





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 16 సెప్టెంబర్ 2025


## ప్రజల ప్రాణాల కంటే
# వ్యాపారాలే ముఖ్యమా...?

### గుంతపల్లి గాజులగూడెం రహదారి ధ్వంసం,
### ప్రయాణికులకి తీవ్ర ఇబ్బందులు
### మైనింగ్ లారీల దెబ్బకు రోడ్డు ధ్వంసం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామం నుండి గాజులగూడెం వరకు పంచాయతీరాజ్ రహదారి తీవ్రంగా దెబ్బతింది. మైనింగ్ లారీలు అధిక లోడుతో వెళ్తుండడంతో రహదారి గుంతల మాయమైపోయింది. వర్షాల కారణంగా రహదారి మొత్తం బురదమయమై వాహనాలు ఇరుక్కుపోతుండటంతో రాకపోకలు కష్టసాధ్యమయ్యాయి.

**రైతు ప్రాణం బలి అధికారుల నిర్లక్ష్యం**

15 రోజుల క్రితం గాజులగూడెం గ్రామానికి చెందిన రైతు గుంతపల్లి శివాని రహదారిపై లారీ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.

మిగతా 2 లో..

## స్వచ్ఛత ఉత్సవ్" కార్యక్రమాల
# విజయవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను

మిగతా 2 లో..

## పట్టా భూమి అక్రమ కబ్జా
### తాళ్లపల్లి బాధితుల ఆవేదన



2 లో..

## బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన జిల్లా అధ్యక్షులు

**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

( కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామ మండల జిల్లా కమిటీలను త్వరలో ప్రకటించబోతామని పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని కార్యకర్తలు ఆ దిశగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.



## పారిశుధ్య పనులు
# పకడ్బందీగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్......**

అధికంగా వర్షాలు కురిసినందున డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ హైమావతి మండల ప్రత్యేక అధికారులను, మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గడిచిన రెండు మూడు రోజులు



మిగతా 2 లో..

## సమస్యలు సత్వరంగా పరిష్కరించాలి



2 లో..

# ప్రజల ప్రాణాల కంటే వ్యాపారాలే ముఖ్యమా..?

(మొదటి పేజీ తరువాయి..)

రహదారి పాడవడం, లారీల అధిక లోడుతో వెళ్లడమే దీనికి కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఘటన జరిగి 15 రోజులు గడిచినా ఇప్పటివరకు రహదారి మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంద

అనుమతులు ఇచ్చేటప్పుడు రహదారి సామర్థ్యం ఆలోచించారా..?

129 గుంతపల్లి రెవెన్యూ సర్వే నంబరులో లొహియా మైన్స్‌కు 2021 జనవరి 30న 20 సంవత్సరాల లీజు మైనింగ్ అనుమతులు ఇచ్చారు. రెవెన్యూ, పర్యావరణ, కాలుష్య నియంత్రణ బోర్డు వంటి పలు శాఖల అధికారులు ప్రజా దర్బార్‌లోనే అనుమతులు ఇచ్చారు. అనుమతులిచ్చేటప్పుడు రహదారి కెపాసిటీ, గ్రామ రహదారులపై లారీల ప్రభావం గురించి ఒక్కసారి ఆలోచించారా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్..?

అధికారుల క్షేత్రస్థాయి పర్యటన లేకపోవడంతో మైనింగ్ వ్యాపారులు అధిక లోడుతో లారీలను నడుపుతూ రహదారులను ధ్వంసం చేస్తున్నారు. నిబంధనలకు లోబడి మట్టిని తరలిస్తున్నారా..? లేక ఇష్టానుసారంగా కొనసాగుతున్నారా..? అనే తనిఖీలు జరగకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

"ప్రజా భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి" గ్రామస్తుల డిమాండ్

"ప్రభుత్వానికి రాయల్టీ చెల్లిస్తే చాలా రోడ్డు ధ్వంసం అయినా పర్వాలేదా..? ప్రజల ప్రాణాల కంటే వ్యాపారాలకే విలువ ఉన్నదా..?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కనీస భద్రతా చర్యలు లేకుండా మైనింగ్ కొనసాగించడాన్ని నిలిపి వేయాలని, వెంటనే రహదారిని బాగు చేయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు

# పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి




(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు పగడ్వాందిగా నిర్వహించేలా మండల ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమీషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు . ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమాన్ని సంక్షేమ శాఖ, డిఆర్డిఓ,విద్య తదితర శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించి అన్ని వయసుల బాలికలు మరియు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ వైద్య సేవలతో పాటు ప్రత్యేక వ్యాధి నిపుణులచే వైద్య సేవలు అందించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ ను ఆదేశించారు. స్వచ్ఛతాహే సేవా 2025 కార్యక్రమం ద్వారా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజల సహకారంతో శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, వ్యర్థాలు తొలగింపు, పర్యావరణహితమైన పండుగల నిర్వహణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్య ను ఆదేశించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య తో కలిసి స్వచ్ఛతాహే సేవ 2025 కార్యక్రమ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ నెల 16 న రాష్ట్ర ఆర్టిఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మరియు ఆర్టిఏ కమిషన్ సభ్యులు ఐడిఓసి సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:00 గంటల వరకు ఆర్.టి.ఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో ఆర్టిఐ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని, తదనంతరం 4 గంటల నుండి 6 గంటల వరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ గదులలో ఆర్టిఐ పెండింగ్ కేసులపై హియరింగ్ నిర్వహిస్తారని సంబంధిత సమాచారంతో పిఐఓ లు ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఉత్సవ్" కార్యక్రమాల విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ ౧- స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణహితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. 1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల (సి,టియు,ఎస్) మ్యాపింగ్ %-% జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి, ఎస్,హెచ్,ఎస్ 2025 పోర్టల్‌లో భౌగోళిక స్థానం, ముందుమీది-తరువాతి ఫోటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశాలను శాశ్వతంగా శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలి. 2. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. 3. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి. 4. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శు భ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద సాంస్కృతిక పండుగ అయిన బతుకమ్మ పండుగ ఏర్పాట్లను కమిషనర్ అశ్రిత్ కుమార్ సోమవారం రోజున వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు ప్రత్యేక పండుగ అయిన బతుకమ్మ పండుగలో భాగంగా బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను సమీపంలోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కోమటి చెరువు, నర్సాపురం చెరువు, ఎర్ర చెరువు, మచ్చవాణి కుంట, చింతల్ చెరువు పట్టణంలోని ప్రతి చెరువు వద్ద బతుకమ్మ పండగ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సుందరీకరణలో భాగంగా కోమటి చెరువు వద్ద నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్నటువంటి నాలుగు ముఖః రూపాలకు రంగులు వేస్తున్న పనులను పరిశీలించారు. విద్యుత్ దీపాలు, బతుకమ్మ ఘాట్ లకు రంగులు, పార్కింగ్ టైల్స్, చెరువుల తుంగ తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం అనంతరం మహిళల సంబరాలకు మరియు సందర్శకుల ఆహ్లాదానికి సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు , కౌన్సిల్ సభ్యులు వడ్లకొండ సాయి, బర్ల మల్లికార్జున్,ప్రజాప్రతినిధులు బందారం రాజు,అధికారులు ప్రేరణ,శ్రీనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు సత్వరంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్.....హైమావతి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 152 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమి అక్రమ కబ్జా

సంగారెడ్డి, 15 సెప్టెంబర్: కలెక్టరేట్ మేజర్ న్యూస్.

సంగారెడ్డి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో పట్టా భూమిని రాజకీయ నాయకుల సహాయంతో అక్రమంగా కబ్జా చేయించుకున్నారని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ వాసులు అభ్యంతరకరంగా పేర్కొనడం ప్రకారం, సర్వే నం. 446లో మొత్తం 1 ఎకరా 11 గుంటలు భూమి ఉంది. అందులో 30 గుంటలను పాఠశాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా దానం చేసినప్పటికీ మిగిలిన 19 గుంటల భూమిని అధికారికంగా అందజేయాలని పలుమార్లు పంచాయతీ ఆఫీసులో భూభారతి ప్రోగ్రాం లో వినతిపత్రాలు సమర్పించారు. బాధితులు పంచాయతీ అధికారుల వద్ద విరివిగా కంప్లైంట్ చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వారి అసహనానికి కారణమైంది. స్థానికులు, ఆ భూమిపై రాజకీయ నాయకులతో కలిసి కొందరు అక్రమ కబ్జాదారులు ప్రాపంచిక హక్కులు పొందారని, అధికారుల ఆదరణతోనే తమకు చెందిన భూమిని కబ్జా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని పర్యవేక్షించిన సంఘ సేవకులు, ప్రజాస్వామ్య కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారు తెలియజేసిన వివరాల ప్రకారం, భూమి సంబంధిత అధికారిక దస్త్రాలను సమీక్షించి, వాస్తవ



పరిస్థితేనికి జోక్యం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర ర్ అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య మౌలిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు, సంస్థలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసు మీద పరిష్కారం కోసం అధికారుల వైపు నుండి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు తీవ్రంగా కోరుతున్నారు.

## విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలు అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రుద్రారం శంకర్, యువ నాయకులు పృధ్వీరాజ్, విజయ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఇంజనీరింగ్ మహాను బావుడు విశ్వేశ్వరయ్య -చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సాంకేతిక అభివృద్ధిలో ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు చేపట్టాలి అని ఆయన అన్నారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలు గొప్పవని నగర అభివృద్ధి కోసం నగరంలోని ప్రజలందరికీ తాగునీరు ఇబ్బందులు ఉండకుండా డ్యాములు కట్టడంలో తన నైపుణ్యం నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, షణ్ముఖ ,సతీష్ ,వెంకటేశం గౌడ్, వీరేష్ ,ప్రభు ,నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘ చైర్మన్గా మధుసూదన్ రెడ్డి



**కొల్చారం మేజర్ న్యూస్.**

కొల్చారం మండల చిన్న ఘనపూర్ సహకార సంఘానికి నూతన పాలకవర్గ సభ్యులు, చైర్మన్ మధుసూదన్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు సహకార సంఘంలో గతంలో 9 మంది డైరెక్టర్లు ఉండగా వారిలో నలుగురు డిఫాల్టర్లుగా ఉండడంతో పాలకవర్గంలో నుండి నలుగురు సభ్యులను తొలగిస్తూ మిగిలిన ఐదుగురు సభ్యులతోజిల్లా సహకార అధికారి కరుణాకర్ నూతన పాలకవర్గాన్ని నియమించారు. ఈ మేరకు సహకార సంఘం అధ్యక్షులుగా నూతన సభ్యులు మధుసూదన్ రెడ్డిని ఎన్నుకోవడంతో మధుసూదన్ రెడ్డి సోమవారం చిన్న ఘనపూర్ సహకార సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్ గా పి నరేష్ గౌడ్ బాధితుల స్వీకరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి నరేష్ గౌడ్ లు మాట్లాడుతూ సహకార సంఘం లో రైతులకు సమస్యలు తలెత్తకుండా ఎరువులు విత్తనాలు సరఫరా చేయడంతో పాటు సకాలంలో రైతుల ధాన్యం తూకం వేసి విలువలకు తరలించేలా చర్యలు చేపట్టనున్నట్లు రైతుల సమస్యలు తన దృష్టికి తీసుకెళ్తే సత్వారం పరిష్కారం అయ్యేలా చూస్తానని నూతన చైర్మన్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మందనాగులు మాజీ డైరెక్టర్లు మల్లేశం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ గా మొహమ్మద్ ఫయాజొద్దీన్,

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా అల్లాదుర్గ్ క్లస్టర్ ఆఫీసర్ మొహమ్మద్ ఫయాజొద్దీన్, సోమవారం చార్జి తీసుకున్నట్లు అయన తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం ను అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ పుట్టి నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు పోషణ్ కార్యక్రమం పై శిక్షణ

### ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శివకుమార్



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ ఆఫీసు లో అంగన్వాడి టీచర్లకు పోషణ్ భి, పడాయి భి కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు, శిక్షణ కార్యక్రమంలో భాగంగా పుట్టినప్పటి నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల అభివృద్ధి మైలురాళ్ల గురించి అంగన్వాడీ టీచర్లు చేయవలసిన కార్యక్రమాల సమీక్ష నిర్వహించారు, పిల్లలు పుట్టినప్పటి నుండి మొదటి మూడు సంవత్సరాల లోపు సరైన ప్రేరణ, పోషణ అందించి వారిని గృహ సందర్శనల ద్వారా ఫాలోఅప్ చేయాలి. 3-6%ఎ% పిల్లలు అభివృద్ధి మైలురాళ్లను చేరుకోవడంలో ఇందులో ప్రీస్కూల్ కార్యక్రమాలు ముఖ్యపాత్ర వహిస్తుందని కాబట్టి పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు ప్రతి సెంటర్లోనూ నిర్వహించి పిల్లలకు నేర్పించాలని ఈ ట్రైనింగ్లో తెలిపారు, పిల్లల ఎదుగుదలపై జీవితంలో మంచి పౌరులుగా ఎదుగుతారు కాబట్టి వారిని భారీ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ప్రతి అంగన్వాడీ టీచర్ దని తెలియజేశారు, బిడ్డ పుట్టిన మొదటి మూడు సంవత్సరల కాలాన్ని నవచేతన గా మూడు నుంచి ఆరు సంవత్సరాల కాలాన్ని ఆధర్ శీల గా విభజించడం ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివకుమారి, వసుమతి, మేహత %అఎజూం% శంకర్ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి తూప్రాన్, ఘనపూర్, మనోహరాబాద్ గోమారం సెక్టార్ల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# హైడ్రాలిక్ ఫోమ్ కార్ వాష్ సెంటర్ ను ప్రారంభం



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పట్టణంలో అనిల్ యాదవ్,దుర్గేష్ యాదవ్, మహ్మద్ అబిద్ అన్సారీ గార్ల ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ ఫోమ్ వాషింగ్ సెంటర్ ను వివిధ పార్టీ నాయకులతో కలిసి సోమవారం సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ యవత తల్లిదండ్రులు మరియు ప్రభుత్వాల మీద ఆధారపడకుండా సొంత కాళ్ల పై నిలబడే విధంగా ఇలాంటి పనులను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పురం మహేష్, నత్తి బాలరాజు కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గోపాల్, ఎల్ శ్రీనివాస్ గౌడ్, తుమ్మల రాజు యాదవ్, డి. ఎన్.రాజు, కనిగిరి రవి కుమార్, రవీందర్ రెడ్డి, మహేష్ యాదవ్, సిమెంట్ నవీన్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి 8 లక్షల రూపాయల చెక్కును పంపిణీ

, శ్రీరామ సిగ్నింగ్ మిల్లులో జరిగిన ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి కంపెనీ యజమాని మాట్లాడి తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, 8 లక్షలు పరిహారం ఇచ్చే విధంగా కంపెనీ యజమానిని ఒప్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నెత్తి మల్లేష్ ముదిరాజ్, తో పాటు కంపెనీ ప్రతినిధి సుబ్బారావు, ఏనుగు సురేష్, సతీష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు,

# తహసిల్దార్ కార్యాలయం ముందు ర్యాలీ ధర్నా

**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ మండల కేంద్రంలో ఆసరా పింఛన్ పెంపు కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు, జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ నేతృత్వంలో వందలాది మంది పింఛన్ దారులు హైవే నుండి భారీ ర్యాలీగా బయలుదేరి తూప్రాన్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. “పింఛన్ పెంచాలి %-% పేదల బతుకులు గట్టెక్కాలి” అంటూ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇంతకుముందు ఇచ్చిన పింఛన్ సరిపోవడం లేదని పింఛన్ దారులు బాధ వ్యక్తం చేశారు. మాకు ఒక్కటే ఆదాయం అదే పింఛన్. అది పెంచకపోతే బతుకు భారమవుతుంది అని వారు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పేదల జీవనోపాధికి పింఛన్ పెంపు తప్పనిసరి. ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్ మొత్తాన్ని పెంచకపోతే మరింత పెద్ద ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సర్గల పరశురాములు మాదిగ, కాలకంటి సత్యం మాదిగ, అర్గల శంకర్ మాదిగ, కృష్ణ బుడగ జంగం సుజాత, నాగరాణి, హుస్సేన్, లక్ష్మి, శివరాజు, పోచయ్య, అనిత, భూమయ్య తదితర పింఛన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా కలిసి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్ కార్యాచరణ కోసం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ మాట్లాడుతూ పింఛన్ పెంపుపై ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఉద్యమాలు చేస్తాం. అవసరమైతే చలో కలెక్టరేట్, హైదరాబాద్‌లో చలో అసెంబ్లీ కార్యక్రమాలకు పిలుపునిస్తాం” అని హెచ్చరించారు.



# పత్రికా స్వేచ్ఛను హరిస్తే చూస్తూ ఊరుకోం

## జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో కలెక్టర్ కు జిన్నారం జర్నలిస్టుల ఫిర్యాదు



**జిన్నారం మేజర్ న్యూస్:**
ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై రెవెన్యూ అధికారుల చర్యల మేరకు ప్రచురించిన యదార్ధ వార్త కథనాలపై లీగల్ నోటీసులతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ సర్వే నెంబర్ 27లోనీ తెలంగాణ కాలనీలో అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తూ వచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ యంత్రాంగం ఆదేశాలతో కూల్చివేతలు చేయగా అట్టి వార్తలు పలు (మెట్రో ఈవినింగ్, సూర్య నేటి దినపత్రికల యాజమాన్యాలు) వార్తాపత్రికల్లో ప్రచురించడం ద్వారా అక్రమార్కులు పత్రికా స్వేచ్ఛ హరిస్తూ లీగల్ నోటీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని జర్నలిస్టులు పేర్కొన్నారు. బెదిరింపులతో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. కాగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులపై తగు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు లీగల్ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డిని జర్నలిస్టులు కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి అక్రమ కబ్జాల వ్యవహారంపై వార్త కథనాలు ప్రచురిస్తున్న జర్నలిస్టులకు అక్ర మార్కులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. ఈ మేరకు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ బాధ్యులైన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నలభై ఎనిమిది గంటల నిరసన దీక్ష...




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సెప్టెంబర్ 17 నుండి 19 వరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. సోమవారం కోర్టు లోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు నిరసనగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని అలాగే న్యాయవాదులు జడ్జిలపై సంఘ విద్రోహ శక్తులు చేస్తున్న దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. రెండు రోజులు జరుగుతున్న ఈ దీక్షలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ నాగల్ గిద్ద మండలం మరియు మనూర్ మండలాలలో ఇటీవల కురిసిన అధిక వర్షానికి సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రాన్ని అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఈ రెండు మండలాలలో సింగూరు బ్యాక్ వాటర్ ద్వారా వరి, పత్తి పెసరు మినుము సోయాబీన్ తదితర పంటలు నీట మునిగాయని దీని ద్వారా ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాగల్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, అశోక్ పాటిల్, శంకర్ పటేల్, సోపన్ పటేల్, వెంకట్ రాజ్వ, ఉల్లెప్ప మేత్రి, బాలాజీ, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు

## యూఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలపై నిర్లక్ష్యం వహిస్తుందని, లభారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కమిటీని నియమించడం జరిగింది. సోమవారం యూఎస్ఎఫ్ఐ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు మేడే గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన కమిటీ అధ్యక్షులుగా బి. నవీన్, ఉపాధ్యక్షులుగా టి. సందీప్, బాలికల కమిటీ అధ్యక్షురాలిగా మహేశ్వరి, ఉపాధ్యక్షురాలుగా గాయత్రిలను ఏకగ్రీవంగా విద్యార్థులు ఎన్నుకున్నారు. 21 విద్యార్థి సభ్యులతో కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ యుఎస్ఎఫ్ఐ విద్యా వ్యవస్థపై నూతన విద్యా విధానాల పట్ల కార్పొరేట్ విద్య వ్యవస్థ, అధిక ఫీజులపై వివరించారు. వెంటనే రూ. 13 వేల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో దశలవారీగా ఉద్యమాలు ఉదృతంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి శ్రీనివాస్, అధిక సంఖ్యలో నూతన కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిన చేసిన తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మునిసిపల్ పరిధిలోని చెల్లపూర్ గ్రామానికి చెందిన బాధితుడు కొండె అంజయ్య కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం చెల్లాపూర్ రెండవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బాధితుడు కొండే అంజయ్య కు మంజూరైనా సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కొండే దేవి రెడ్డి,ఒగ్గు రాములు,ఆకుల ఆజి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే ఇవ్వాలి

### ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా - వినతి పత్రం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న రెండు నెలల జీతాన్ని తక్షణమే ఇవ్వాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్త గొల్ల దశరథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈరోజు ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి ఎంపిఓ సంతోష్ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు రాకపోవడం వలన ఏ విధంగా జీవనం సాగించాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు చాలీచాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికులు బతుకుతున్నారని ఆ జీతాలు కూడా సకాలంలో రావడం లేదు. గ్రామాలనే పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలకు అందుబాటులో నిత్యం సేవ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. కానీ కార్మికుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదు అన్నారు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని కార్మికుల ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు భాస్కర్ ఆనందం శేఖర్ నగేష్ యాదమ్మ మైపాల్ సంజీవ్ ముస్తాక్ రవి తదితరులు పాల్గొన్నారు



## మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష రూ. 5 వేల జరిమాణ

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**
పెద్దశంకరంపేట మండల పరిధిలోని మాడ్సేట్పల్లి గ్రామానికి చెందిన తలారిమోహన్ అనే వ్యక్తి జైనర్ బాలికపై జరిపిన అత్యాచారం కేసులో నేరం రుజువైనందున సోమవారం మెదక్ జిల్లా సెషన్స్ నాయమూర్తి నీలిమ నిందితునికి 20 సంవత్సరాల జైలుశిక్ష రూ.5 వేల జరిమానా విధించినట్లు పెద్దశంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. 2020 సంవత్సరంలో మాడ్చుట్పల్లి గ్రామస్థుడైన తలారిమోహన్ అదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని ఆశచూపి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మెదక్ జిల్లా స్పెషల్ ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పలు దఫాలుగా విచారణ జరిపి తలారి మోహన్ చేసిన నేరం రుజువయిట్లు గుర్తించిన జిల్లా: స్టేషన్స్ నాయమూర్తి నీలిమ అతనికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# సిగాచీ పరిశ్రమ బాధిత కుటుంబాలకు వెంటనే న్యాయం చేయాలి

**ఒకే విడతలో పూర్తి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి**

**ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**- టీజేఏసీ జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్**



**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, 54 మంది కార్మికులు మృతికి కారణమైన యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయలేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ టీజేఏసీ జిల్లా చైర్మన్ వై అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.. సిగాచి బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, టీజేఏసీ జిల్లా కన్వీనర్ అశోక్ కుమార్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రహమాన్, హెచ్ఎంఎస్ నాయకులు ఈశ్వర్ ప్రసాద్ కార్మిక ప్రజా సంఘాల నాయకులు కలెక్టరేట్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు మొమోరాండం ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల్లో ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృత్యువాత పడి రెండున్నర నెలలు గడుస్తున్న కార్మికుల పూర్తి న్యాయం జరగలేదని అన్నారు.. ఇప్పటివరకు యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు సినిమా టాకీస్ దగ్గర తోక్కిసలాట లో ఒకరు మృతిచెందితే అరెస్టు చేసి జైల్లో పడుతున్నారు కానీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల 54 మంది కార్మికులు చనిపోయి మరో 28 మంది తీవ్రంగా గాయపడి క్షతగాత్రులు గా మిగిలిపోయి జీవచ్ఛవాలుగా పడి ఉంటే యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చనిపోయిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు క్షతగాత్రులకు 10 లక్షలు పరిహారం నెలరోజులు ఇస్తామని ప్రకటించారు. ప్రకటించి రెండున్నర నెలలు గడుస్తున్న 11 కుటుంబాలకు 46 లక్షలు, మిగతా వాళ్లకు 25 లక్షలు పరిహారం అందించామని అధికారులు చెప్తున్నారు. గాయపడ్డ వారికి యాజమాన్యం ఇష్టానుసారంగా అందజేసిందని అన్నారు. కార్మికుల చనిపోయిన కుటుంబాలకు ఒకే విడతలో నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని గాయపటి వారికి పది లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుల పట్ల మానవతా దృక్పథంతో యాజమాన్యం ఆలోచించాలి కానీ కర్కశంగా వ్యవహరిస్తుందని అన్నారు. పూర్తిగా తగ్గేవరకు మెరుగైన వైద్యం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉండి పోరాడుతామని అన్నారు..



# ప్రజావాణికి 27 ఫిర్యాదులు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, అందిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 27 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి.ఆర్.ఓ పద్మజ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సమర్పించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యతను నిలబెట్టాలని సూచించారు. అలాగే, జిల్లా సంబంధిత సిఎం ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోపల తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ రాథోడ్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



ఆలిండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా సేవాలాల్ రాథోడ్ నాయక్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిబద్ధతతో మరింత బాధ్యతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు ఈ పదవి బాధ్యతను తనకు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ ఉమేష్ జాదవ్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఇతర జిల్లాల అధ్యక్షులు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలుఈ గొప్ప విశ్వాసాన్ని మరింత బాధ్యతతో నిబద్ధతతోకృషితో సమర్ధతతో నిర్వర్తించేందుకునిరంతరంగా సంకల్పిస్తున్నాను మీ అందరి ఆశీర్వాదాలు మరియు సహకారానికిధన్యవాదాలతో యువజన అధ్యక్షుడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సేవాలాల్ నాయక్

# వికలాంగుల కు 6000/- పింఛన్లు పెంచాలి




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల్ కేంద్రంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయుత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో మండల్ కేంద్రం నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన, 22నెలలు గడిచిన వికలాంగులకు 6000/-, వృదులకు, ఒంటరి మహిళలకు,4000/- గీత, నేత కార్మికులకు కండరల క్షినత గలబాధితులకు 15000/- పెంచాలని డిమాండ్ చేశారు.. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్, వి హెచ్ పి ఎస్ నాయకులు ఆకుల పెద్ద వెంకటేశం, వెంకన్న,షేక్ ముజిబ్, కిషన్, పుల్లయ్య,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు సడాకుల కృష్ణ మాదిగ, జార్జ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఐఈయు బీహెచ్ఈఎల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పటాన్ చెరు, మేజర్ న్యూస్....**

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ బీహెచ్ఈఎల్ బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బి శ్రీవాణి ఎన్నికయ్యారు. బిహెచ్ఎల్ బ్రాంచిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు అధ్యక్షురాలు శ్రీవాణి తెలిపారు. ఉపాధ్యక్షురాలు కే ఆర్ కే శ్రీవల్లి, ప్రధాన కార్యదర్శి గీత రాజస్వామినాతాన్, సంయుక్త కార్యదర్శి వి ఆర్ రాజేశ్వరి, అదనపు కార్యదర్శి ఫిర్దోస్ ఫాతిమా, కోశాధికారి ఎం ఎన్ పద్మజ నారాయణ్, మహిళా సంఘం కన్వీనర్ గీత రత్నకేశ్వరి, డివిజన్ కౌన్సిల్ సభ్యుడు కే జగదీశ్ సింగ్, కార్యవర్గ సభ్యులుగా ఉమ సుబ్రమణ్యం, ఎం జయప్రద, వి ఎస్ ఎన్ మూర్తి, జే ఇందిరా, వై.శ్రీదేవి, ఎస్.ఎమ్.శుబాన్గిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి బ్రాంచ్ మేనేజర్ పి వెంకట సుబ్బయ్య, క్లాస్-1 అధికారులు, డెవలప్మెంట్ అధికారుల సంఘ నాయకులు, ఏజెంట్స్ సంఘ ప్రతినిధులు తదితరులు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు శ్రీవాణి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి అలుపెరుగని పోరాటం చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.



## తాసిల్దార్‌కు వినతి పత్రం

**మేజర్ న్యూస్ పుల్కల్**



మండల కేంద్రంలో నల్లోల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,వికలాంగుల చేయూత పింఛన్లు పెంచాలని తాసిల్దార్ కృష్ణకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు .వికలాంగులకు 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీతా కార్మికులకు 2000,కండరాల క్షీణత తో బాధపడుతున్న బాధితులకు 15000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు రామ్ చందర్, లక్ష్మణ్, యాదుల్ల, బాలరాజ్ మాదిగ, రమేష్ మాదిగ, కృపారామ్, జంగం శంకర్, సొంగ నరేష్, ఫయాజ్, విశ్వనాతం, సొంగ నరేష్. పాల్గొన్నారు.

## ఘనంగా అభిషేక్ పాటిల్ జన్మదిన వేడుకలు.



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ యువ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ కు కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిషేక్ పాటిల్ జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అభిషేక్ పాటిల్ మాట్లాడుతూ తన తండ్రి శివరాజ్ పాటిల్ సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, తన తండ్రి మాదిరిగానే తాను కూడా సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గందిగే రాజు, అనిశెట్టి రాజు, అన్మి శెట్టి లడ్డు, బీర్నెల్లి రవణప్ప, కొండాపూర్ సతీష్ ,జలీల్, చింటూ, మోసిన్, కలిగినరేష్, శరత్, గని తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని
కంగ్టి మండలం చాప్ట(%ఖ%) గ్రామానికి చెందిన గాండ్ల మహాదేవ్ కి ఆసుపత్రి వైద్య ఖర్చులకు మంజూరు అయిన 4,00,000(నాలుగు లక్షల రూపాయల) ఎల్ఓసి చెక్కును లబ్ధిదారులకు సోమవారం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ బసప్ప మారుతి, మాల్ పటేల్ నాగిశెట్టి, రామ్ పటేల్, ఉపరి మోహన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను

# వక్రీకరించడం తగదు..

**సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తాం..**

**సదాశివపేట లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ..**

**సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్.**



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఎర్రజెండా పార్టీ నాయకత్వన భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారుఈరోజు సదాశివపేట సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసులో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే చెప్పు చెప్పుకోదగ్గ పోరాటం సాయుధ రహితంగా పోరాటం అని అన్నారు 1946 నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల వరకు ఈ పోరాటం జరిగింది అన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం ఎర్రజెండా పార్టీ నాయకత్వం ఈ పోరాటం కోసాగింది అని అన్నారు ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు వీర మరణం పొందారని అన్నారు ఈ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలది అన్నారు. దున్నే వాడికి భూమి ఉండాలని నినాదం ఈ పోరాటం నుంచే వచ్చింది అన్నారు. కానీ ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు అన్నారు బిజెపి పార్టీ వారు మాత్రం ఈ పోరాటాన్ని మతోన్మాద కోణంలో చిత్రీకరించి ప్రజలకు వాస్తవాలు తెలియకుండా ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు ఈ పోరాటంలో బిజెపి పార్టీ నాయకత్వం ఏ ఒక్కరు కూడా పాల్గొనలేదు పోరాటంలో పాలు గొన్నని వారికి మాట్లాడే అర్హత లేదు అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం బిజెపి ప్రచారం నిర్వహించడం దుర్మార్గమన్నారు . తెలంగాణ ప్రాంతంలో నైజాంకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులని ఊరు వాడ ప్రజలకు తెలుసు అన్నారు సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజల తరఫున ప్రజా సమస్యల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనిల్ భూషణం శ్రీకాంత్ మోహన్ మల్లేశం దశరథ్ శేఖర్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు

# సిద్దార్థ నగర్ స్మశాన వాటికి రహదారి మూసినవారిపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పణ





**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మున్సిపాలిటీలోని 29వ వార్డు, సిద్దార్థ నగర్ ప్రాంతంలో ఉన్న స్మశాన వాటికకు ప్రధాన రహదారి నుండి వచ్చే ప్రాధమిక ప్రవేశ దారిని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి మూసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారి మూసివేతను స్వీకరించని కారణంగా ప్రజలు పెరుగుతున్న సమస్యను పరిష్కరించాలని సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి మల్లయ్య, ఉపాధ్యక్షులు రాములు గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, నర్సిములు కృష్ణ, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. వినతి పత్రంలో ప్రైవేట్ వ్యాపారి పై చర్యలు తీసుకొని, స్మశాన వాటిక కు సంబంధించిన ప్రధాన రహదారి పునఃప్రవేశాన్ని తెరవాలని ప్రత్యేకంగా కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ వినతి పత్రాన్ని స్వీకరించి తగిన చర్యలు తీసుకోవడం విషయమై హామీ ఇవ్వడం జరిగింది.

# ఆకుల రంగుల పట్టికతో ఎరువుల ఆదా



**రామాయంపేట మేజర్ న్యూస్**

ఆకుల రంగుల పట్టిక సహాయంతో ఆకు యొక్క రంగును బట్టి ఎరువులను వేసుకున్నట్లయితే నియమిత మోతాదులో ఎరువుల వాడకం వల్ల పంటలకు చీడపీడల బెడద తగ్గుతుంది సాధారణంగా రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడడం ముఖ్యంగా నత్రజని సంబంధిత ఎరువులను వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ప్రతి పంటకు సూచించిన మేరకు కాకుండా ఎక్కువ మొత్తంలో ఎరువులు వేయడం జరుగుతుంది ఎక్కువ ఎరువులు వేయడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా పెరుగుతుందని రైతులు అపోహ పడతారు కానీ పంట తన సామర్థ్యం మేరకు మాత్రమే ఎరువులను వేరు వ్యవస్థ ద్వారా శోషించి ఆ రకం యొక్క సామర్థ్యమును బట్టి దిగుబడి రావడం జరుగుతుంది కానీ రైతులు నత్రజని సంబంధిత ఎరువులు ముఖ్యంగా యూరియా ఎరువును ఎక్కువగా వేయడం ద్వారా పంట ఎక్కువగా పచ్చబడటం వలన ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహ ఉంది పంట యొక్క ఆకుల రంగుల తీవ్రతను బట్టి ఎరువుల మోతాదు అతి సులభంగా గుర్తించే విధంగా ఆకుల రంగుల పట్టికను ప్రవేశపెట్టడం జరిగింది దీనికి ఎలాంటి సాంకేతిక నైపుణ్యం అవసరం లేదు కేవలం ఆకుల యొక్క రంగులను ఈ పట్టికలోని వివిధ దశల్లో ఉన్న రంగుల ఆధారంగా గుర్తించవచ్చు ఒకటి రెండు దశలో లేత ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే ఆ పంటకు నత్రజని ఎరువులు తప్పనిసరిగా వేయాలని మూడు నాలుగో దశ లో మద్యస్థ ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే కొంతమేరకు తగ్గించుకొని నత్రజని ఎరువులను వాడాలని ఐదు ఆరవ దశలో ఉన్నటువంటి ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్నట్టయితే వాటికి నత్రజనికి సంబంధిత ఎరువుల వాడకం తక్కువ చేసుకోవాలని అర్థం ఈ రంగుల ఆధారంగానే ఎరువులను వినియోగించడం ద్వారా నియమిత మోతాదులో ఎరువులు వాడుకొని మంచి దిగుబడులను సాధించవచ్చని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ తెలిపారు ఆకుల రంగుల పట్టిక ఉపయోగించి ఆకుల యొక్క రంగులను గుర్తించి ఎరువుల వాడకంపై సోమవారం రామయంపేట మండలం పట్టణ శివారులో గల అశోక్ అనే రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు



# రామాయంపేట,సిద్దిపేటకు రాకపోకలు ప్రారంభం



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి గత 15 రోజుల క్రితం కృంగిపోవడంతో మెదక్ నుండి సిద్దిపేట కు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక రోడ్డు వేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ నందిగామ గ్రామం వద్ద భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి కల్వర్టు కుంగిపోవడంతో గత 20 రోజుల నుండి రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోగా ప్రత్యామ్నాయంగా ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక రోడ్డు అందుబాటులోకి తీసుకువచ్చి రాకపోకలను ప్రారంభించి ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బ్రిడ్జి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కావున కొత్త బ్రిడ్జి నిర్మించేం తవరకు వాహనదారులు తాత్కాలిక బ్రిడ్జి పైనుండి వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని ఆదేశించారు. అలాగే రోడ్డు మరమ్మతులకు సహకరించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు, మండల గ్రామ ప్రజలు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్అండ్ బి అధికారి రాయపాటి, గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి,మాజీఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,విద్యుత్ ఏఈ గణేష్,లైన్మెన్ రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్, నసీరుద్దీన్, అంజిరెడ్డి, రుషికేష్,చందు,బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిజ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మృతరాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బండారి చిన్నక్క ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం ఉరివేసుకొని ఇంటిలో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.(37) ఆమెకు కూతురు రుచిత(15), కొడుకు హరీష్(12) ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు కాంటారెడ్డితిరుపతిరెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులుమావురం రాజు, ఉపాధ్యక్షులురామలుగౌడ్, తాడేంమల్లేశం, బండారి యాదగిరి,కుమార్,అనిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పురోహితుడు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉయ్యాల పానపు సేవ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, కాకి రాజయ్య, తదితరులు ఉన్నారు.

## పంటలలో డ్రోన్ల ద్వారా పిచికారితో ఎన్నో ప్రయోజనాలు

### వ్యవసాయ అధికారి నాగం కృష్ణ..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

వ్యవసాయ పంట పొలాలలో రైతులు డ్రోన్ల ద్వారా ఎరువులను పిచికారి చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బూరుగుపల్లి కి చెందిన మల్లికార్జున్ తన పంట పొలంలో డ్రోన్ల ద్వారా ఎరువులను పిచికారి చేయడం జరిగిందన్నారు.. వ్యవసాయంలో డ్రోన్లను పంటలను పర్యవేక్షించడానికి క్రిమి సంహారక ఎరువులను చల్లడానికి నేల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి విత్తనాలు వేయడానికి నీటి పారుదల నిర్వహించడానికి పంటలను పర్యవేక్షించడానికి డ్రోన్లను ఉపయోగించడం జరుగుతుందన్నారు.. సాంకేతికత ద్వారా పంటల దిగుబడిని పెంచడం ఖర్చులను తగ్గించడం. మందులు చల్లడానికి పట్టే సమయం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు పాల్గొన్నారు..



# అంగన్వాడి టీచర్ల నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం శిక్షణ..



## అల్లాదుర్గం సిడిపిఓ పద్మలత..

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్

అంగన్వాడి టీచర్లలో నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అల్లాదుర్గం సిడిపిఓ పద్మలత అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ బి పడై బి కార్యక్రమం ద్వారా అంగన్వాడి టీచర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.. అంగన్వాడి కేంద్రాలలో నూతన విద్యా విధానం ప్రకారం నిర్వహణ తీరు పిల్లల పోషణ ఎదుగుదల సంరక్షణ తల్లిపాల లోపాలు వంటి విషయాలపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.. ఈ శిక్షణ మూడు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు.. ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ ఇక్కడ నేర్చుకున్న అంశాలను అంగన్వాడి కేంద్రాలలో పాటించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్పలత శ్రీశైల భాగ్యమ్మ ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

# అధునాతనమైన కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయడం అభినందనీయం...

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్



ప్రజలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో కూడిన ఇలాంటి అధునాతనమైన కళ్యాణ మండపాలు నర్సాపూర్ పట్టణంలో నిర్మించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు సోమవారం నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డులో గల న్యూ క్లాసిక్ గార్డెన్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు చిన్న పెద్ద శుభకార్యాలను ఫంక్షన్ హాల్ లోనే జరుపుకుంటున్నారని శుభకార్యాలు నిర్వహించుకునే వారికి అన్ని సౌకర్యాలతో కూడిన అధునాతన పద్ధతులతో నిర్మించిన క్లాసిక్ గార్డెన్ నిర్వహకులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సయ్యద్ అల్తాఫ్ సయ్యద్ ఉస్మాన్ సయ్యద్ ఆధ్మాన్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాజీ జెడ్పిటి శ్రీనివాస్ గుప్తా పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నాయకులు హరీష్ వర్ధన్ రియాజ్ అశోక్ హకీం భాయ్ రిజ్వాన్ అజ్మత్ మహ్మద్ అశోక్ రసన్ రామ గౌడ్ సురేష్ నాయక్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

## పర్యావరణ పరిరక్షణ ప్రాంతా బాధ్యులు శ్రీకాంత్. చంద్రశేఖర్ రాధాకృష్ణ..



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ ప్రాంత బాధ్యులు శ్రీకాంత్ రుద్ర.. చంద్రశేఖర్.. రాధాకృష్ణలు అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వృక్ష రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం మాట్లాడారు.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు.. పర్యావరణం లో భాగంగా ప్రతి ఒక్కరు చెట్లను కాపాడడం.. నీటిని కాపాడుకోవడం.. ప్లాస్టిక్ వాడకం తగ్గించడం అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు.. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. నీటిని కూడా పొదుపుగా వాడుకోవాలని .. ప్రతి ఒక్కరు బయటకు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ కాకుండా చేతి సంచిని ఉపయోగించుకోవాలని వివరించారు. ప్రకృతిని ప్రతి ఒక్కరు కాపాడుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం. జిల్లా పర్యావరణ ప్రముఖ రవివర్మ.. పేట కంద పర్యావరణ ప్రముఖ శైలేష్.. ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీతారామారావు సతీష్ గౌడ్.. ఉపాధ్యాయ బృందం సిద్దిరాములు దయానంద్ హనుమాన్లు సత్యకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు... .

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

## మున్సిపల్ కమీషనర్....... అశ్రిత్ కుమార్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

పట్టణంలో పారిశుద్ధ్య లోపం లేకుండా పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వార్డు ఆఫీసర్ లను మున్సిపల్ కమీషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు.సోమవారం రోజున అన్ని ఆదేశించారు. ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుల హాజరు అనంతరం తప్పనిసరిగా వార్డులలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులు నిర్వహింప చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో ఎక్కడ కూడా పిచ్చి గడ్డి,చీదు లేకుండా చూడాలని మరియు వర్షం కారణంగా రోడ్లపైకి కొట్టుకు వచ్చిన ఇసుక లేకుండా తొలగించాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణకు వెళ్లిన సమయంలో తప్పనిసరిగా మున్సిపల్ వారి చెత్త వాహనానికి చెత్త అందచేసి వారి వివరాలను సేకరించి వారు ఎక్కడ చెత్త వేస్తున్నారో పరిశీలించాలన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా బ్లాక్ స్పాట్ లేకుండా చూడాలన్నారు. ఎవరైనా చెత్త బహిరంగ ప్రాంతాల్లో వేసినట్లయితే వారిని గుర్తించి అవగాహన కల్పించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. వార్డులలో పర్యటిస్తున్న సమయంలో మున్సిపల్ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించే సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ ఇలా మున్సిపల్ సంబంధిత సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఇంటి పన్ను,నీటి పన్ను వసూలు చేయాలని మరియు ట్రేడ్ లైసెన్స్ సైతం వసూలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు సైతం ఇంటి మరియు నీటి పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా వార్డు ఆఫీసర్ లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా వార్డులలో పర్యటిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎవరైనా హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందేనన్నారు. శిథిలావస్థకు చేరిన గృహాలు ఉన్నట్లయితే గుర్తించి వర్షాకాలం దృశ్య సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షం కారణంగా వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని మరియు వార్డులలో ప్రతి మంగళవారం,శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రజలలో సైతం నీరు నిల్వ ఉన్నట్లయితే నిల్వ నీటిలో దోమ లార్వా వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడకుండా పాటించాల్సిన జాగ్రత్తలను తెలియపరచాలని ఆదేశించారు. రానున్న బతుకమ్మ పండగ సందర్భంగా తమ వార్డు పరిధిలో ఉన్నటువంటి బతుకమ్మలను నిమజ్జనం చేసే అన్ని చెరువులు,కుంటల వద్ద ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సైతం క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని అనుమతులు తీసుకుని నియమనిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.సమావేశంలో ప్రేరణ (DYEE),శ్రీనివాస్ (RO), వెంకట్ రావు (JAO),శ్రీనాథ్ (AEE) గార్లు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా అందించాలి

సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్:



రైతులకు ఇబ్బంది తలెత్తకుండా యూరియా పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు. సోమవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్నీ వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన వెంటనే యూరియా నిల్వ ఉంచకుండా రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. రైతులు వర్షాకాలంలో వేసిన పంట వివరాలు వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి పరుశురాం రెడ్డి తదితపాల్గొన్నారు.

## కన్నతండ్రికి తల కొరివి పట్టిన కన్న కూతురు

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని ఖాసీం పూర్ గ్రామానికి చెందిన ధరావత్ చందు(43) సోమవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతునికి కుమారుడు లేకపోవడంతో అతని ఏకైక కుమార్తె సోని తండ్రికి తల కొరివి పట్టింది. ఆడపిల్ల తలకొరివి పట్టడం గ్రామస్తులు శోకసముద్రంలోకి మునిగిపోయారు.

# చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుదామని పర్యావరణ ప్రేమికుడు, నవ సమాజ నిర్మాణ సమితి జాతీయ అధ్యక్షులు లక్కరసు ప్రభాకర్ వర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావురూకుల గ్రామంలో మాజీ ఎంపీపీ గన్నమనేని శ్రీదేవి చందర్ రావు తో కలిసి విత్తన బంతులను వెద జల్లారు. ఈ సందర్భంగా ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10 లక్షల విత్తనభంతులు తయారుచేసి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఉచితంగా పంపించి, రోడ్ల వెంబడి గుట్టల పైన అడవులలో చల్లడం ద్వారా చెట్ల పెంపకానికి దోహదం చేయడంతో పాటు, పర్యావరణానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో ప్రకృతి ప్రేమికులు, విద్యార్థుల సహకారంతో మరింత ఎక్కువగా విత్తన బంతులు తయారుచేసి అన్ని ప్రాంతాలకు పంపిస్తామని, ఎవరైనా తమ ప్రాంతానికి విత్తన బంతులు కావాలంటే తనని సంప్రదించాలని వారికి ఉచితంగా విత్తన బంతులు పంపిస్తామని అన్నారు. ఈ విత్తన బంతులలో ముఖ్యంగా మర్రి, మారేడు, వేప, రావి, జువ్వి, చింత, ఉసిరి, సీమసింత, మామిడి లాంటివి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఐలయ్య యాదవ్, లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, యాదవ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు రాము యాదవ్, ఎలుపుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చాలని తహసిల్దార్ కు వినతి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



ఎన్నికల ముందు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు, చేనేత, కల్లుగీత, బీడీ, తదితర కార్మికులకు పెన్షన్లు పెంచుతానని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుందరగిరి భాస్కర్, మద్దూర్ మండల అధ్యక్షులు గడిపే రవి లు మద్దూర్, దూల్మిట్ట, తహసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ ల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెంచుతామని వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు చేనేత బీడీ కార్మికులకు 2000 నుండి 4,000 వరకు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. కండరక్షిణత కలిగిన వారికి 16 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని డిమాండు

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నా



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ.ఆరు వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల పెన్షన్ రూ.నాలుగు వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం నంగునూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురాం మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు కట్కూరి యాదగిరి, ఎంఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ ఇంఛార్జి కెమ్మసారం అశోక్, ఎంఎస్పీ నంగునూరు మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండల ఇంఛార్జి ఆరెపల్లి కనకయ్య ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు పెన్షన్లను పెంచుతామని హామీ చిన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు 21 నెలలు గడుస్తున్నప్పటికీ పెన్షన్లు పెంచ లేదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6000లు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ.4000ల పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. మానవతావాది పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి పెన్షన్లు పెంచే వరకు విశ్రమించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేవులపల్లి హరిబాబు, దేవులపల్లి శంకర్, వృద్ధుల హక్కుల పోరాట సమితి నాయకులు చింతల యాదయ్య, దేవులపల్లి చంద్రయ్య, చిర్రం పోచయ్య, దేవులపల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# మనసున్న డాక్టర్ కళ్యాణ్ కుమార్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు విరాళంగా అందజేసిన డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్.ఎం డి మనసున్న వైద్యుడిగా ఖ్యాతి గాంచిన సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ మరోసారి తన సేవా భావాన్ని ప్రదర్శించారు. తెలంగాణ ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్న ఆయన గతంలో తాను విధులు నిర్వహించిన సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు రూ.25 వేల రూపాయల విలువైన వైద్య పరికరాలను విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ కు ఆయన 10 స్టెతస్కోప్ 5 గ్లూకోమీటర్లు 5 బీపీ ఆపరేటర్లు, 10 థర్మామీటర్లు అందజేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.డాక్టర్ కొమురవెల్లి కళ్యాణ్ కుమార్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై వైద్యులు చూపుతున్న అనుబంధం సమాజంలో మరింత ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డికి ఘన నివాళి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్న తుంగతుర్తి ఎంపీడీవో కార్యాలయ ఔట్సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి చిత్రపటానికి మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. తన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లు కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ..




**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మండల కేంద్రంలో నీలకంఠ సంఘ భవనంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సంస్మరణ సభ సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ నాడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికే భూమి కావాలని దొరలు భూస్వాములు రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కుల మతాలకతీతంగా పోరాటాలు నిర్వహించి ఈ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు.ఆ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 4 వేల మంది ప్రాణాలు అర్పించారని ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు.ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాదులు చరిత్రను వక్రీకరించడం దుర్మార్గం అన్నారు.ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం,దీనిని ప్రజలు చరిత్ర క్షమించదని మతోన్మాదులను హెచ్చరించారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు.ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూపంపకం ముఖ్యమైనదని దున్నే వానికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా నాయకత్వానా పోరాటం జరిగిందన్నారు.మన పక్కనే ఉన్న శ్రీలంకలో గత సంవత్సరం క్రితం ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. మన పక్కనే ఉన్న నేపాల్ దేశంలో అక్కడి ప్రభుత్వం వ్యవహరిస్తున్న నియంతృత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి అక్కడి అధ్యక్షభవనాన్ని ముట్టడించి ధ్వంసం చేశారని నేపాల్ అధ్యక్షుడు పారిపోయే పరిస్థితిలో పోరాటం జరిగిందని గుర్తు చేశారు.ప్రస్తుతం మన దేశంలో కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేస్తుందన్నారు.ప్రజల నుండి జిఎస్టి పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడుతు కార్పొరేట్ ధనవంతులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఇక్కడ కూడా అదే తరహాలో ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న రైతులు సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.గోపాలస్వామి దుబ్బాక మండల కార్యదర్శి ఎస్. నవీన దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ మీరుదొడ్డి,,అక్బర్ పేట భూంపల్లి మండలాల కార్యదర్శులు అంజయ్య ఎల్లయ్య నాయకులు సాదిక్ శ్రీనివాస్ దినేష్ నర్సింలు సాజిద్ దేవయ్య రాజు లక్ష్మినారాయణ ఎల్లారమం రవి ప్రశాంత్ సమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ల

# మున్సిపల్ కార్యాలయం ముందు డ్వాక్రా మహిళల ధర్నా



**సిద్ధిపేట ప్రతినిధి/ గజ్వేల్, మేజర్ న్యూస్........**

డ్వాక్రా మహిళలకు బ్యాంకుల నుండి లీగల్ నోటీసులు రావడంతో భయ భ్రాంతులకు గురైన మహిళలు సోమవారం రోజున స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గ్రూపు సభ్యులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మహిళా గ్రూపులలో గోల్మాల్ చేస్తున్న ఆర్పీలు( కృష్ణ లీల) తమ సొమ్మును కాజేసి ఇప్పుడు వారిని అడిగితే మాకు ఏమీ తెలవదని మాకు సంబంధం లేదని అలాగే ఆర్పి కృష్ణ లీల ఆమె భర్త యాదగిరి మరియు కర్ణాల మంజుల లు గ్రూపు సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . గ్రూప్ సభ్యులు వారిని అడిగితే నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి కేసులు పెట్టారు కదా అధికారులు మీకు డబ్బులు ఇప్పిస్తారు అని బెదిరిస్తున్నారని అన్నారు. 120 మంది అంటే పది గ్రూపులలో అవకతవకలు జరిగాయనీ అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆడిట్ అధికారి జయశ్రీ విచారణ చేసి రిపోర్టు అధికారులకు పంపింది కానీ రికవరీ చేయమని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.తీసుకున్నది లక్ష కానీ రెండు లక్షల కట్టమని బ్యాంకు నోటీసులు రావడం జరిగిందని అన్నారు .ఈ విషయంపై ఆర్పి కృష్ణ లీల మరియు కర్ణాల మంజులను అడిగితే కొంతమందికి అమౌంట్ ఇచ్చామని మీరు కేసులు పెట్టారు కాబట్టి ఎక్కడైతే కేసులు పెట్టారు అక్కడే అడుక్కోండి వాళ్ళే ఇస్తారు డబ్బులు అని మహిళలను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు డబ్బులు వారికి బ్యాంకులో కట్టకపోతే మాకు ఆత్మహత్యలు శరణ్యమని కంటతడిపెట్టారు. న్యాయం జరగకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు .సమస్య అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



సెప్టెంబర్ 16న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో సంస్మరణ సభ ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరాన్ పల్లి అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం సిపిఎం పార్టీ అమరుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. ఈ సంస్మరణ సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సంస్మరణ సభలో మండల వ్యాప్తంగా గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు ప్రజాతంత్ర వాదులు కమ్యూనిస్టు వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లాకం సభ్యులకు కొంగరి వెంకట మావు, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, మద్దూర్ మండల కమిటీ సభ్యులు వేల్పుల విజయ్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వాగ్దానాలు అమలు చేయాలి



**సిద్ధిపేట ప్రతినిధి/గజ్వేల్ , మేజర్ న్యూస్........ ..**

అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు రెట్టింపు చేస్తామనీ చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్నారని మండి పడుతూ సోమవారం రోజున గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించిన అనంతరం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రాములు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష మాదిగ పిలుపు మేరకు మండల రెవెన్యూ కార్యాలయాల ముందు వికలాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వితంతువులకు 2000 నుంచి 4000 వరకు పెన్షన్ వికలాంగులకు 4000 నుంచి 6000 పెన్షన్ ఇస్తామని రేవంత్ రెడ్డి వాగ్దానాలు చేసి, ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాత పెన్షన్లను రెట్టింపు ఇస్తామని చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు మర్చిపోయిన రేవంత్ రెడ్డి నీ ప్రతిపక్షాలు అడగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలపై ఉన్న శ్రద్ధ పెన్షన్లు పెంచాలనే ద్యాస కాంగ్రెస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని మండి పడ్డారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి రాజకీయ గురువు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే కొత్త పెన్షన్లు రెట్టింపు చేసి అందిస్తూ ఉన్నాడు. కానీ తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్లు సరిగా అందించకపోవడంతో పాటు కొత్త పెన్షన్లు ఉన్న పెన్షన్లను పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ మర్చిపోయారని అన్నారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు చేసి ప్రభుత్వానికి స్తంభింప చేస్తామని హెచ్చరించారు.

# ఎనిమిదవ జాతీయ పోషణ అభియాన్ మాసం కార్యక్రమం విజయవంతం చేయాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....



. ఈనెల 17 నుండి వచ్చేనెల 16 వరకు జరగనున్న ఎనిమిదవ జాతీయ పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో పోషణ అభియాన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ – ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలు పిల్లలకు పోషకాహారం పోషకాహార తల్లిపాలపై అవగాహన , బిఎంఐ బాడీ మసాజ్ ఇండెక్స్ ని ఎలా నిర్ణయించుకోవాలి తెలియజేస్తూ చక్కెర పదార్థాలు ముని పదార్థాలు తక్కువ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలి. పోషకాహార నిపుణులు సహాయం తీసుకుని ప్రతిరోజు ఎన్ని క్యాలరీలు పోశాకహారం తీసుకోవాలి. చిరుధాన్యాలు ఏ విధంగా తీసుకోవాలి , వంటల రూపంలో అవగాహన కల్పించాలి మెప్మా వారితో కలిసి పట్టణాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కల్పించాలి. జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, బాలికల వసతి గృహాలు, బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు రక్తహీనత ఇతర ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందరికీంచాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. పోషణ అభియాన్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల సమన్వయం ద్వారా విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి డబ్ల్యుఓ లలిత కుమారి, డీఎం %�ు% హెచ్ ఓ నాగ నిర్మల, డిపిఓ సాయిబాబా, జడ్పిసిఓ జానకిరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ నవీన్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గీతంలో ఇంజనీర్స్ డే వేడుకలు...

పటాన్ చేరు మేజర్ న్యూస్



పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గీతం విశ్వవిద్యాలయం కోగాన్, గిట్ హబ్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. అభివృద్ధి కోసం నగరంలో ప్రజలందరికీ తాగునీరు ఇబ్బందులు ఉండకుండా తన వంతు పాత్రను పోషిస్తూ డ్యాములు కట్టడంలో తన నైపుణ్యం నిర్వహించడం జరిగింది. ఇంజనీరింగ్స్ డే దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఇంజనీరింగ్ డే, విద్యార్థులు ఇంజనీర్లు ప్రత్యేక సదస్సులు సెమినార్లు నిర్వహించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించారు. 1955లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రధానం చేసింది.

## యాత్రదానం పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పటాన్ చేరు మేజర్ న్యూస్

నిరుపేదలకు, అనాధలకు ,నిరాశ్రయుల కోసం తెలంగాణ రోడ్డు రాష్ట్ర, రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన యాత్ర దానం పోస్టర్ను ఎమ్మెల్యే సోమవారం ఆవిష్కరించారు. పటాన్ చేరు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... ఆర్టీసీ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లాలని ఉన్న , ఆర్థిక స్తోమత లేని అనాధలు , నిరాశ్రయులు, వృద్ధులు ,దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పంపించేలా ఎవరైనా దాతలు ముందుకు వస్తే యాత్ర దానం కార్యక్రమం ద్వారా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఆర్టీసీ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ అనాధశ్రమాలు వృద్ధాశ్రమాలు నిరాశయాలను సైతం వివిధ పుణ్యక్షేత్రాలకు పంపించేందుకు ఎమ్మెల్యే సొంత నిధులు ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కృష్ణ డోలారోహనం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్

పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయంలో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయంను మామిడితోరణాలతో, వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు, పులిహోర, అన్నదానం కార్యక్రమం నిర్వహంచారు.

# మైత్రి హిల్ వ్యూ వెంచర్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

జిన్నారం మేజర్ న్యూస్:

**తప్పుడు సమాచారంతో అక్రమ నిర్మాణాలు, ఇంటి నెంబర్లు కేటాయింపు**

**ఆక్రమణలపై అధికారుల తప్పుడు సమాచారం**

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్న కాంగ్రెస్ యువజన నాయకుడు ఇమ్రాన్**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని 274, 275, 276 సర్వే నంబర్లలో మైత్రి హిల్ వ్యూ అక్రమ నిర్మాణాలు జరిపి, ఇంటి నెంబర్లను కేటాయించడం పై మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో తప్పుడు సమాచారాన్ని ఇవ్వడంపై మున్సిపల్ కాంగ్రెస్ యువజన నాయకుడు ఇమ్రాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజావాణి కార్యక్రమాల్లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మైత్రి హిల్ వ్యూ డెవలపర్స్ కు మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్ల ఇవ్వడంపై తక్షణమే విచారణ జరపాలని సంబంధిత పత్రాలను జతచేసి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కాగా ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగలేదని ఇంటి నెంబర్లు కేటాయించలేదని తప్పుడు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ అక్రమ నిర్మాణాలపై అదేవిధంగా మూడు ఎకరాల 35 గుంటలు సర్వే నంబర్ 274లో ఏడు గుంటలు, బొల్లారం నుంచి కాజీపల్లికి వెళ్లే రోడ్డుకి కేటాయించడంతో సర్వే నెంబర్ 278లో ఒక ఎకరా స్థలం కబ్జా జరిగిందన్నారు. అక్రమాలకు సంబంధించిన మ్యాప్ తో సాటిలైట్ మ్యాప్ జతపరచడం జరిగిందని ఈ పత్రాలను పరిశీలించి మైత్రి హిల్ వ్యూ వెంచర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు.

## ఘన వ్యర్థల ద్రమ్ముల కలకలం

జిన్నారం మేజర్ న్యూస్:

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆసాని కుంటలో గుర్తుతెలియని పరిశ్రమలకు సంబంధించి రసాయన ఘన వ్యర్థాల డ్రమ్ములను వదిలివేసిన ఘటన చోటుచేసుకుంది. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆసానికుంటలో ఘన వ్యర్థాలను పారబోతపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు అందుకున్న పిసిబి పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ ఆసాని కుంట ను తనిఖీ చేశారు. ఘన వ్యర్థాల డ్రమ్ములను పరిశీలించి రసాయన శాంపిల్స్ సేకరించారు. బాధ్యులైన పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు. కాగా సేకరించిన శాంపిల్స్ రిపోర్టుల ఆధారంగా కారణమైన పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారి పేర్కొన్నారు.

